# 43

# మహా మోసగాడు

## (13:11-18)

క్రైస్తవులను లయపరచే పనిలో అపవాది ప్రయత్నించే ఒక మార్గం భయపెట్టడం. రెండవ మార్గం మోసగించడం. 12వ అధ్యాయంలోని ఎఱ్ఱని మహా ఘటసర్పం "సర్వలోకమును మోసపుచ్చుచునుండు సాతానుగా" గుర్తింపబడ్డాడు (9 వ.).[1] ఏదెను తోటలో, అపవాది (సర్పము) హవ్వను మోసపరచాడు (ఆదికాండము 3:13), ఆనాటినుండి మానవజాతిని వాడు మోసగిస్తునే ఉన్నాడు. పౌలు యిలా రాశాడు, "సర్పము తన కుయుక్తిచేత హవ్వను మోసపరచినట్లు మీ మనస్సులును చెరుపబడి, క్రీస్తు ఎడలనున్న సరళతనుండియు పవిత్రతనుండియు ఎట్లయినను తొలగిపోవునేమో అని భయపడు చున్నాను" (2 కొరింథీయులకు 11:3). "మోసపోకుడి" అని బైబిలు క్రైస్తవులను హెచ్చరిస్తునే ఉంది (1 కొరింథీయులకు 6:9; 15:33; గలతీయులకు 6:7; యాకోబు 1:16; ద్వితీయోపదేశకాండము 11:16ను చూడు).

మన గత పాఠం భయపెట్టే ఘటసర్పం యొక్క ఏజెంటును గూర్చి: సముద్ర మృగము (13:1–10). ఈ పాఠము మోసగించే ఘటసర్పం యొక్క ఏజెంటును గూర్చి: భూ మృగము (13:11–18). ఈ రెండవ మృగము "భూనివాసులను మోసపుచ్చుచున్నది" అని 14వ వచనం అంటుంది.[2] అపవాది మనలను మోసగించే కొన్ని పద్ధతులను మన లేఖన భాగం బయలుపరచుతోంది. మన హృదయాలు ప్రభువుమీద నిలిపినంత కాలం – వాడు మోసగించలేని స్థితిని కూడ అది బయలుపరచుతోంది.

### తానేమైయున్నాడో అలా వాడు కన్పించడు (13:11, 12, 14-17)

"మరియు భూమిలోనుండి మరియొక క్రూరమృగము పైకివచ్చుట చూచితిని"[3] అని యోహాను అన్నాడు (11ఎ వ.). ఒకవేళ యోహాను యిలాటిదాన్ని చూచియుండ వచ్చు:[4] సముద్ర మృగాన్ని, ఘటసర్పాన్ని ఆహ్వానించడం చూచి, దాని సమీపానున్న నేల అదిరిపోయి ఉండవచ్చు, భూమిలో పగుళ్లు కన్పించాయి, గాలి దుమ్ముతో నిండుకొంది. పొలంలో, ఉపరితలం ఉబ్బుకొనినట్టుంది. ఏదో బలమైనది, శక్తిగలది ఉపరితలానికి వచ్చుటకు పోరాడుతూ ఉంది. నేలలోనుండి ఎలాటి వింత జంతువు పైకి వస్తుంది?

#### వాడు దేన్ని పోలియున్నాడు

ఆ జీవి కండ్ల ముందు కన్పించేసరికి, హాని లేనిదిగాను, అమాయకమైనదిగాను ఆశ్చర్యం గొలిపేలా కన్పించింది: "గొఱ్ఱెపిల్ల కొమ్మువంటి రెండు కొమ్ములు దానికుండెను"

(11బి వ.). ఏ యితర వివరాలు యివ్వబడలేదు, కాని దాని సాధారణమైన రూపు గొఱ్ఱెపిల్లవంటిదిగా కన్పించింది.[5] కొమ్ముల యొక్క సింబాలిక్ భావం బలం, కాని ఆ మృగం యొక్క హానిలేని రూపంనుండి ప్రక్కదారి పట్టించేలా లేదు – ఎందుకంటే "గొఱ్ఱెపిల్ల కొమ్ములవంటి" కొమ్ములు దాని ఉన్నిలోనుండి కనబడి కనబడనట్టున్నాయి.[6]

అయినా, ఆ మృగం తన నోరు తెరిచినప్పుడు, మోసయుక్తమైన దాని రూపం తేటగా కన్పిస్తుంది: "అది ఘటసర్పమువలె మాటలాడుచుండెను" (11సి వ.). గొఱ్ఱె చర్మాలను ధరించుకున్న తోడేళ్లను గూర్చి ప్రభువైన యేసు హెచ్చరించారు (మత్తయి 7:15); గొఱ్ఱె చర్మం ధరించుకున్న ఘటసర్పాన్ని గూర్చి యోహాను యిప్పుడు హెచ్చరిస్తున్నాడు.

వాడు "ఘటసర్పమువలె మాట్లాడినందున," మారు రూపంలోనున్న గొఱ్ఱెపిల్ల రంకె వేసినట్టు కొందరు భావించారు. నా ఊహ ఏమంటే, "–అపవాదియనియు సాతాననియు పేరుగల ఆది సర్పమైన ఆ మహా ఘటసర్పమువలె" వాడు బుసకొట్టాడు (ప్రకటన 12:9).[7] నా మనస్సులో, మెత్తనైన సమ్మతింపజేయు, ఊరడించే మతపరమైన వల్లెవేయు – చిత్రకారుడు అని నేను వింటాను.

"మతపరమైన వల్లెవేయు – చిత్రకారుడు" అనే ప్రయోగం నేను ఎందుకు చేశానంటే ప్రకటనలో యితర చోట్ల భూ మృగం "అబద్ధ ప్రవక్త" అని పిలువబడింది (16:13; 19:20; 20:10); వాని బలము మతం. మొదటి మృగాన్ని పూజించుమని జనులను ప్రేరేపించడమే వీని ప్రాథమిక కార్యం (12 వ.). మొదటి మృగాన్ని "క్రైస్తవ వ్యతిరేక రాజకీయ అధికారమని" పేరు పెట్టాం. రెండవ మృగాన్ని "క్రైస్తవ వ్యతిరేక మతాధికారం" అని పేర్కొంటాను.

దేశము – సంఘము వేరు వేరుగా ఉంచి పెంచబడినవారికి[8] రాజకీయ అధికారము మతాధికారము అపవాది ప్రక్క ప్రక్కన ఉంచుతాడనే భావన వింతగా తోచవచ్చు. మరోవైపు, ఈ పాఠాన్ని చదివే కొందరికి అది వింతగా తోచకపోవచ్చు. లోకమంతటిలో, రాజకీయ విధానాన్ని సామరస్యంగా మెయిన్‌టెయిన్ చేయడానికి శక్తులు జతకూడాయి.

భూ మృగము యొక్క సహజమైన లక్షణం, తాను ఎలా కన్పించాడో వాడు అది కాదు. ఒకటి దేన్ని అనుకరిస్తుందో దానిలా కన్పించడం నకిలీయొక్క మోసమైయుంటుంది. ఈ విధంగా, ఈ జంతువు బయటికి చూస్తే గొఱ్ఱెపిల్లలా ఉంది. వాస్తవానికి, గొఱ్ఱెపిల్లకు యిది బద్ధ విరోధమైయుంది. హాని రహితమైనదో అమాయకమైనదో అందులో ఏదీ దానిని గూర్చి లేదు:

(1) "అది ఆ మొదటి క్రూరమృగమునకున్న అధికారపు చేష్టలన్నియు వానియెదుట చేయుచున్నది"[9] (12ఎ వ.). మొదటి మృగానికి ఘటసర్పం తన అధికారాన్ని యిచ్చినందున (13:2, 4) అంటే, "ప్రతి వంశముమీదను ప్రతి ప్రజమీదను ఆయా భాషలు మాటలాడు వారిమీదను ప్రతి జనముమీదను" అధికారము యియ్యబడినందున (13:7), అది బహు గొప్ప అధికారమైయుంది.

(2) ప్రత్యేకించి, రెండవ మృగం, "చావుదెబ్బతగిలి బాగుపడియున్న ఆ మొదటి మృగమునకు భూమియు దానిలో నివసించువారును[10] నమస్కారము చేయునట్లు అది

బలవంతము చేయుచున్నది"[11] (12బి వ). "కత్తి దెబ్బ తినియు బ్రదికిన యీ క్రూరమృగమునకు ప్రతిమను[12] చేయవలెనని అది భూనివాసులతో" చెప్పడం కూడ యిందులో చేర్చబడింది (14బి వ.). మొదటి మృగానికి నమస్కారం చేయాలని అది భూనివాసులను బలవంతం చేస్తుంది (12 వ.), "వాని ప్రతిమను కూడ చేసి నమస్కారం చేయమంటుంది" (15బి వ.).

(3) చివరిగా, క్రూరమృగమును దాని ప్రతిమను పూజించని ఎవనినైనా శిక్షించే అధికారం ఆ భూ మృగానికుంది. ఒక విధానము ఆర్థిక ఒత్తిడి చేయడం. ఆ మృగమునకు నమస్కరించినవారికి తమ "కుడిచేతిమీదనైనను తమ నొసటియందైనను" ముద్ర వేయబడింది (16బి వ.), ఆ ముద్ర గలవారు తప్ప "క్రయ విక్రయములు చేయుటకు మరి యెవనికిని అధికారము లేకుండునట్లును అది వారిని బలవంతము చేయుచున్నది" (17ఎ వ.). "కొనకుండ, అమ్మకుండ వ్యక్తులు ఆటంకపరచబడ్డారంటే వారు వెలివేయబడినవారై యుండి, సమాజ జీవితంలో పాలుపొందనొల్లకుండిరి."[13] వాని నాయకత్వాన్ని వెంబడించనివారు బానిసత్వానికిగాని, ఆకలి చావులకుగాని తరచుగా గురిచేయబడ్డారు.[14]

"ఆ మృగము యొక్క ప్రతిమకు నమస్కారముచేయనివారిని హతము చేయునట్లు" అబద్ధ ప్రవక్తకు అధికారమియ్యబడెను (15బి వ.).[15] నెబుకద్నెజరు యొక్క ప్రతిమకు నమస్కారము చేయ నిరాకరించిన ముగ్గురు హెబ్రీ యువకులు అగ్నిగుండములోనికి పడద్రోయబడిన సంగతి మనకు తెలిసినదే (దానియేలు 3).

**అతడు ఎవరై నాడు (నేడు) ఉన్నాడు**

ఈ మృగము ఎవడైయున్నాడు? రోమా సామ్రాజ్యమని మొదటి మృగాన్ని మనం గుర్తించడం సరియైయుంటే,[16] యోహాను దినాల్లో చక్రవర్తి పూజను అమలు చేయ నిలిచిన నిర్వహణలు రెండవ మృగాన్ని సూచిస్తున్నాయి. Bruce Metzger యిలా రాశాడు,

> జూలియస్ సీజరుతో ఆరంభమై, రోమా చక్రవర్తులు దైవములుగా భావించబడ్డారు, అంటే, దేవతకు చెందే పూజ యొక్క అంతస్థు వారికి యివ్వబడింది. ఇది, ముందటి చక్రవర్తులకు వారి మరణానంతరం, అయితే తరువాత కాలపు చక్రవర్తులకు వారి జీవిత కాలంలోనే ... "మా ప్రభువు మా దేవుడు" అని చక్రవర్తియైన డొమిషియన్ తన్ను సంబోధించవలసినదిగా కోరాడు. ఏ పట్టణాలకు యోహాను వ్రాస్తున్నాడో వాటిలోని ఎక్కువ చోట్ల "ఈ దేవతలకు" (దేవుళ్లకు) గుడులు నిర్మించబడ్డాయి – అద్వితీయ సత్య దేవుని పరలోక సంబంధమైన నివాస స్థలానికి హేళనగా యిది జరిగింది.
>
> చక్రవర్తిని పూజించడమనే మతాచార పద్ధతిని వృద్ధి చేయడమనే విధానం చివరకు చక్రవర్తి యొద్దనుండియే వచ్చినా, దాన్ని అమలు చేయడమనేది స్థానిక అధికారులకు అప్పగించబడింది. ఈ రాజకీయ తాబేదారులే రెండవ మృగముచే తగినట్టుగా రెప్రెసెంట్ చేయబడ్డారు.[17]

Ray Summers ఒక ప్రత్యేకమైన నిర్వహణను సూచించాడు:

> [భూ మృగపు] లక్షణాలన్నీ దేశీయ మతాన్ని చిన్న ఆసియాలో అమలుచేయడానికి "Commune" లేక "Concilia"లా కన్పిస్తాయి. చక్రవర్తి యొక్క ప్రతిమకు పూజను అమలుపరచే బాధ్యతగల దేశీయ మతము యొక్క హక్కుగల అధికారపు సంస్థ యిది.[18]

అబద్ధ ప్రవక్త అనబడేదాని పని "క్రమబద్ధంగా నియమింపబడిన సమయాల్లో ఏలుబడి చేసే చక్రవర్తి, రోమా దేవత, వాటికి సంబంధించిన ప్రతిమలు, విగ్రహాల ఎదుట పౌరులు ప్రార్థించి, ధూపము వేసి ఆరాధించడంతో చక్రవర్తి ఆరాధన దానికి సంబంధించిన యాజకత్వాన్ని వృద్ధి చేయడమైయుంది."[19] చక్రవర్తియైన ట్రేజన్‌కు ప్లినీ అనే (బితునియ గవర్నరు) యిలా రాశాడు,

> అనేకమైన పేర్లతో ఆకాశరామన్న తాకీదులు వచ్చాయి. తాము క్రైస్తవులు కాదన్నవారిని ఎన్నడు క్రైస్తవులుగా ఉండలేదన్నవారిని, నా సమక్షంలో దేవతలకు విన్నపము చేసి తమరి ప్రతిమకు ద్రాక్షారసమును ధూపము వేసినవారిని, ప్రత్యేకించి క్రీస్తును దూషించినవారిని పంపివేశాను. నిజమైన క్రైస్తవులు ఆ పని చేయలేరని నేను విన్నాను.[20]

ప్రకటనలోని రెండు మృగాలు క్రైస్తవులపైన నమ్మశక్యము కానంత ఒత్తిడిని పెట్టారు.

> చక్రవర్తి ప్రతిమ యెదుట ధూపం వేయుటకు నిరాకరించినవారు రాజకీయంగా నగరవాసి హక్కునుండి తొలిగించబడ్డారు, సమాజ బహిష్కరణ చేయబడ్డారు వర్తకపరంగా వెలివేయబడ్డారు. వారి ఉద్దేశాలను సాధించుకొనడానికి సామాజిక ఆర్థిక బహిష్కరణలు సఫలీకృతం కాకపోతే, ఎక్కువ కఠినమైన పద్ధతులు ఉపయోగింపబడ్డాయి. కొండలలో గాని, సముద్రపు ద్వీపాల్లో గాని చనిపోయేలా వారిని దేశబహిష్కరణ చేశారు; వారిని అడవి మృగములకు (ఆహారంగా) వేసారు, సిలువకు మేకులతో కొట్టారు, అపవాది స్వాధీనంలో ఉన్న బుర్రలచేత వారు ఒప్పింపబడిన ఏ విధానంలోను, ప్రతి మార్గంలోను చిత్రహింసలకు గురిచేశారు. నజరేయుని వెంబడించేవారిని నలుగగొట్టి, సంఘాన్ని లేకుండ చేసే ప్రయాసలో సామ్రాజ్యం యొక్క పౌర, మత అధికారాలు ఏకమయ్యాయి.[21]

రోముకు సంబంధించినంతమట్టుకు, చక్రవర్తుల యొక్క తనివితీరని అహంభావాన్ని సంతుష్టిపరచుకొనడం కంటెను ఎక్కువగా ఉద్దేశింపబడినట్టు మనం గ్రహిస్తాం: "సామ్రాజ్యమునకు లేనిదియు అవసరమైనదియునైన అంతరంగ బాంధవ్యం బలవంతం చక్రవర్తి పూజ ప్రసాదించింది"[22] రోమా అధికారుల మనస్సుల్లో, వారికి కావలసింది అన్యాయమైంది కాదని కూడ మనం గ్రహించాలి. చేయబడిన విన్నపాన్ని మనం ఊహించవచ్చు. "రోము నీకు ఏమి చేసిందో చూడు; నీవు అనుభవించే శాంతిని అభ్యుదయాన్ని చూడు; చక్రవర్తి కంటె ఎక్కువ ఉపకారిని నీవు ఎరుగుదువా? స్వల్పమైన కృతజ్ఞత నీచేత ఈ ఆరాధన కార్యమనేదాన్ని తప్పక చేయిస్తుంది."[23] బొమ్మలను పూజించ నిరాకరించడమనే క్రైస్తవుల మొండితనాన్ని ఆ అధికారులు నిజంగానే జీర్ణించుకోలేక పోయారు.

విగ్రహం ముందు నమస్కరించడంలో నేడు ("క్రైస్తవులని" నేడు పిలువబడేవారు సయితం) జనులకు తప్పుగా తోచదు, కాని యోహానుకైతే, అది కడపటి దూషణయై

ఉంది. ప్రకటన గ్రంథంలో, క్రూర మృగమునకును దాని ప్రతిమకును నమస్కరించడం అవిశ్వాసుల శీలాన్ని నిర్వచించేదిగా ఉంటుంది (14:9, 11; 16:2; 19:20; 20:4; 15:2ను కూడ చూడు).[24] మనుష్యులందరు "విగ్రహములను విడిచిపెట్టి, జీవముగల వాడును సత్యవంతుడునగు దేవునికి దాసులు" కావాలనేది ప్రభువు కోరుతున్నాడు (1 థెస్సలొనీకయులకు 1:9).[25]

భూ మృగము చక్రవర్తి ఆరాధనను అమలుచేసే సంస్థలు లేక నిర్వహణలు అని గుర్తించినమీదట, నేడు మనకు లేఖనం అర్థ రహితమైనదని మనం నమ్ముతామా? మన దేశపు నాయకుల బొమ్మల ముందు మనం మ్రొక్కాలనే ఆదేశం ఏమీ లేదు; అలా మ్రొక్కనందుకు మనలను చంపేవారెవరూ లేరు. "మన నాయకుడు మన దేవుడు!" అని అనవక్కరలేదు. "ఎవడైనను చెవిగలవాడైతే వినును గాక" అనే ప్రకటన 13లోని సందేశం ప్రతి తరములోవారికి వర్తిస్తుందనే విషయాన్ని 9వ వచనంచేత స్పష్టపరచుతుంది ఈ సంగతి గుర్తుంచుకోవాలి.

సంఘము, ప్రభుత్వం చేయి చేయి కలిపి పని చేసే దేశాలలో మత స్వాతంత్ర్యం అణచబడుచోట్ల దీనికి విదితమైన వర్తింపు ఉంటుంది. Albert Baldinger యిలా ప్రతిపాదించాడు, "యోహాను యొక్క భూ మృగము ప్రాథమికంగా కైసరు ఆరాధనయై ఉండగా, దేశం యొక్క రాజకీయ లబ్ధికి ఏ మత వశమైన వేశ్యగా చేయబడేదానికి యిది ప్రతినిధిగా ఉంది."[26] దాన్ని నాశనం చేయ ప్రయత్నించేదానికంటె మతాన్ని తమ స్వప్రయోజనం కొరకు మళ్లించడానికి రాజకీయ నాయకులు సాధారణంగా నేర్చుకుంటారు.

ఏదియెలాగున్నా, ఇది ఆ సింబాలిజం యొక్క ప్రాధాన్యతను లయపరచదు. భూ మృగము యొక్క ప్రత్యేకమైన బహుమానం ఏమంటే, మోసం చేయగలవాని శక్తియే – తప్పుగా ఆరాధించడానికి జనులను నడిపించడం. "తప్పుడు ఆరాధనలను వెంబడించిన ప్రతి రూపంలో, పోపు విధానంతో కూడ తప్పుడు మతపరమైన యితర విధానాలలో" భూ మృగము రిఫ్లెక్ట్ అవుతున్నట్టు Homer Hailey అన్నాడు.[27]

తప్పుగా ఉపదేశించేవారు లేస్తారని క్రొత్త నిబంధన అత్యధికంగా చెప్పింది. "అనేకులైన అబద్ధ ప్రవక్తలు వచ్చి పలువురిని మోసపరచెదరు" అని ప్రభువైన యేసే అన్నారు (మత్తయి 24:11; మత్తయి 7:15; 24:24; మార్కు 13:22లను కూడ చూడు). "అటువలెనే మీలోను అబద్ధ బోధకులుందురు … నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుదురు" అని పేతురు క్రైస్తవులను హెచ్చరించాడు (2 పేతురు 2:1). "మిమ్మును మోసపరచువారినిబట్టి యీ సంగతులు మీకు వ్రాసియున్నాను" అని యోహాను అన్నాడు (1 యోహాను 2:26). లోకంలో లక్షలాదిమందిని మోసగించే అబద్ధ బోధకులలో రెండవ మృగము యొక్క ఆత్మ యింకను పని చేయుచున్నది.

దోషాన్ని ఉపదేశించేవారు తేలికగా గుర్తింపబడుతున్నారా? లేదు. అపవాది పరిచారకులు వారేమైయున్నారో అలాగు కన్పించడం లేదు. "క్రీస్తు యొక్క అపొస్తలులమని" చెప్పుకునేవారిని గూర్చి పౌలు వ్రాసినప్పుడు, అతడు తన పాఠకులను ఆశ్చర్యపరచాడు: "సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొనుచున్నాడు గనుక వాని పరిచారకులును

నీతి పరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతి కాదు" (2 కొరింథీయులకు 11:14, 15ఎ).

అబద్ధ ఉపదేశకులు తరచుగా మొదట మంచి యింప్రెషన్స్ చేస్తుంటారు. యేసు యొక్క అద్వితీయ కుమారత్వాన్ని కాదంటారు. తాము "క్రైస్తవులమని" ఒక మత గుంపు చెప్పుకొంటుంది. ఇటీవల సంవత్సరాల్లో అది కుటుంబపరమైన సంగతులను ప్రొమోట్ చేయడానికి ఈ గుంపు టి.వి. ప్రోగ్రాముల్లో కోట్లకొలది డాలర్లను హెచ్చించింది. చితికిపోయిన కుటుంబాలమీద ఈ ప్రచురణలు మంచి ప్రభావాన్ని కనుపరచింది.

అబద్ధ ప్రవక్తలు భక్తిపూర్వకమైన ముఖ తలాలను పెట్టుకున్నట్టయితే, వారిచేత మోసపరచబడకుండ ఎలా ఉండగలం? యోహాను యిలా అన్నాడు, "ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్లియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి" (1 యోహాను 4:1). వారిని పరీక్షించాలి, ఎలా? వాక్యంచేత. వారి ఉపదేశాన్ని వాక్యంచేత పరీక్షించాలి. కేవలం కొంత మాత్రమే కాదు. వారి ఉపదేశమంతటిని పరీక్షించాలి. వారి జీవితాలను కూడ వాక్యపు వెలుగులో పరీక్షించాలి. "కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు ఇటు అటు కొట్టుకొనిపోవు" పసిపిల్లలంగా మనం ఉండకూడదు (ఎఫెసీయులకు 4:14). పౌలు యిలా అన్నాడు,

> సహోదరులారా, మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా భేధములను ఆటంకములను కలుగజేయువారిని కనిపెట్టియుండుడని ... వారిలోనుండి తొలగిపోవుడి. ... వారు ఇంపైన మాటలవలనను ఇచ్చకములవలనను నిష్కపటుల మనస్సులను మోసపుచ్చుదురు (రోమా 16:17, 18).

దేవుని వాక్యముతో పౌలు మాటలను బెరయ పట్టణస్థులు పోల్చి చూచి నమ్మిన దానినిబట్టి వారు మెప్పు పొందారు (అపొస్తలుల కార్యములు 17:11). అలాటి పరిశీలనవలన సత్యోపదేశకులు ఎన్నడూ అవమానపరచబడలేదు. "నేనుగా చెప్పినందుకు మీరు నమ్మనవసరం లేదు" అని నేను నా శ్రోతలకు తరచుగా చెప్తూతూ ఉంటాను. ఉపదేశమంతా దేవుని వాక్యంతో పోల్చబడాలి.

"నా ప్రియ సహోదరులారా, మోసపోకుడి" (యాకోబు 1:16)!

## తనకు లేని శక్తి ఉన్నట్టు అతడు చెప్పకుంటాడు (13:13-15)

బలవంతం చేయడానికే భూ మృగానికి శక్తి ఉంది, కాని వాని మహా గొప్ప బలం మోసగించడంలో ఉంది. అన్నిటికంటే అత్యధికంగా, మోసకరమైన ప్రవక్త మోసకరమైన మతాన్ని వృద్ధి చేస్తున్నాడు.

11వ అధ్యాయంలో నిజ ప్రవక్తలు నిజ విశ్వాసాన్ని వృద్ధి చేయడానికి అద్భుతాలను చేశారు.[28] అబద్ధ ప్రవక్తలు తమ తప్పుడు మత ప్రచారం కొరకు అబద్ధపు అద్భుతాలను ఉపయోగించారంటే ఆశ్చర్యపడనవసరం లేదు. భూ మృగము "గొప్ప సూచనలు చేయుచున్నది" అని 13వ అధ్యాయం అంటుంది (13ఎ వ.). "సూచన" అనే పదం

యోహాను రచనల్లో అద్భుతాలను సూచించడానికి ఎక్కువగా ఉపయోగింపబడింది. "తనకియ్యబడిన సూచనలవలన భూనివాసులను[29] భూ మృగము మోసపుచ్చుచున్నది" (14ఎ; 19:20 చూడు).

రెండు ప్రత్యేకమైన సూచక క్రియలు ప్రస్తావించబడ్డాయి: మొదటిది, "అది ఆకాశమునుండి భూమికి మనుష్యులయెదుట అగ్ని దిగివచ్చునట్టుగా" చేయుచున్నది.[30] (13బి వ.). ఆకాశమునుండి అగ్ని దిగివచ్చునట్టుగా దేవుని ప్రవక్తయైన ఏలీయా చేశాడు (2 రాజులు 1:10, 12); అలాగే అబద్ధ ప్రవక్త కూడ ఆకాశంనుండి అగ్ని దిగివచ్చేలా కనుపరచింది. రెండవది, మృగము యొక్క ప్రతిమ మాటలాడునట్లును, ... "(సముద్ర) మృగము యొక్క ప్రతిమకు ప్రాణమిచ్చుటకై దానికి అధికారము ఇయ్యబడెను" (ప్రకటన 13:15ఎ). ప్రాణంలేనిదానిలోనికి ప్రాణాన్ని ఊదడమనేది దేవుని ప్రత్యేకతల్లో ఒకటై ఉంది (ఆదికాండము 2:7); ఈ విధంగా అబద్ధ ప్రవక్త, "దేవుని ఆటలాడుతూ" ప్రతిమకు ప్రాణం వచ్చినట్టును, అది మాట్లాడగలదియన్నట్టును జనులను నమ్మిస్తుంది.

అద్భుతములు చేయగల సామర్థ్యమే (కనీసం అద్భుతాలు చేస్తున్నట్టు కన్పించడం) "దేవత్వమనిగాని లేక దేవ కటాక్షం పొందినట్టుగాని రుజువేమీ కాదు."[31] కొండమీద ప్రసంగంలో, ప్రభువైన యేసు యిలా అన్నారు,

> "–ప్రభువా, ప్రభువా," అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆ దినమందు అనేకులు నన్ను చూచి "–ప్రభువా, ప్రభువా, మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్లగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా?" అని చెప్పుదురు. అప్పుడు "–నేను మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నాయొద్దనుండి పొండని వారితో చెప్పుదును" (మత్తయి 7:21–23).

ప్రస్తావించబడినవారు నిజంగానే అద్భుతాలు చేశారో, లేక కేవలం అలా చెప్పుకున్నారో ప్రభువు మాత్రమే ఎరుగును, కాని అద్భుతాలు చేసేదానికంటె దేవునికి విధేయత చూపడం శ్రేష్ఠమైయున్నట్టు చెప్పబడింది.

మరల, ఆయన వెళ్లిపోయిన తరువాత "అబద్ధపు క్రీస్తులు, అబద్ధపు ప్రవక్తలు" బయలుదేరుతారని ప్రభువైన యేసు హెచ్చరించారు. "సాధ్యమైతే ఏర్పరచబడినవారిని సహితము మోసపరచుటకై గొప్ప సూచక క్రియలను మహత్కార్యములను కనబరచెదరు" (మత్తయి 24:24; మార్కు 13:22 కూడ చూడు).

పూర్వకాలము ఇశ్రాయేలీయులకు యివ్వబడిన హెచ్చరిక మన చర్చకు సంబంధించి నదైయుంది. ప్రవక్త ఒకడు వారి మధ్యను లేచి "సూచక క్రియనైనను మహత్కార్యమునైనను" చేసే అవకాశమున్నట్టు మోషే మాట్లాడాడు (ద్వితీయోపదేశకాండము 13:1). ఏదియెలాగున్నా, "ఇతర దేవతలను అనుసరించి పూజింతము రమ్మని" ప్రేరేపించినట్టయితే (2 వ.), మోషే వారికి యిలా ఆదేశించాడు,

> ఆ ప్రవక్త మాటలను ... వినకూడదు. ఏలయనగా మీరు మీ దేవుడైన యెహోవాను మీ పూర్ణహృదయముతో మీ పూర్ణాత్మతోను ప్రేమించుచున్నారో లేదో తెలిసికొనుటకు మీ దేవుడైన యెహోవా మిమ్మును పరీక్షించుచున్నాడు. మీరు మీ దేవుడైన యెహోవాకు లోబడి ఆయనకే భయపడి ఆయన ఆజ్ఞలననుసరించి ఆయన మాట విని ఆయనను సేవించి ఆయనను హత్తుకొని యుండవలెను. నీవు నడవవలెనని నీ దేవుడైన యెహోవా నీకాజ్ఞాపించిన మార్గములోనుండి నిన్ను తొలగించునట్లు ... మిమ్మును ప్రేరేపించెను గనుక ఆ ప్రవక్తకేమి ... మరణశిక్ష విధింపవలెను ... (3–5 వచనాలు).

"మీ దేవుడైన యెహోవా మిమ్మును పరీక్షించుచున్నాడు" అనే మాటలు చలిమిరిగొని పోయే మాటలు. "సత్యమును ప్రేమతో" అవలంభింపనివారిపై "మోసము చేయు శక్తి యొక్క ప్రభావాన్ని" గూర్చి 2 థెస్సలొనీకయులకు 2:10–12 మనకు జ్ఞాపకం చేస్తుంది. "వాని రాక అబద్ధ విషయమైన సమస్త బలముతోను," "నానావిధములైన సూచక క్రియలతోను, మహత్కార్యములతోను" ఉంటుందని చెప్పబడింది (9 వ.).

మత సంబంధమైన ఉపదేశకులందరు (అద్భుతాలున్నాయని చెప్పుకునేవారు సహితం) పరీక్షింపబడాలి – బహు తీవ్రంగా పరీక్షింపబడాలి. వారి ఉపదేశం దేవుని సత్యంనుండి మనుష్యులను తొలిగించే పరిస్థితుల్లో, వారు ఎంత రక్తి కట్టించేవారైనా, వారిని తృణీకరించాలి – బహు స్థిరంగాను చివరిగాను ఈ పని చేయాలి.

ప్రకటన 13లో "సూచక క్రియలు" చేసేవారిని గూర్చి మాట్లాడినప్పుడు అబద్ధ ప్రవక్త చేసేది అబద్ధపు సూచక క్రియలని సూచింపనుద్దేశింపబడింది. "తప్పుడు అద్భుతాలు" "అబద్ధ–అద్భుతాలు" అనే మాటలను నేను ఉపయోగించాను. బైబిల్లో నాకున్న జ్ఞానంతోను, మిథ్యలు కల్పించే నా పూర్వ చరిత్రతోను, సహజమైన సందేహ వాదంతోను, *అబద్ధ ప్రవక్త తనకు లేని శక్తిని ఉన్నట్టు చెప్పుకొనేవాడని నేను ఒప్పింపబడ్డాను:*

(1) తన సొంత ప్రజలకే లేనప్పుడు, దయ్యపు శక్తులకు అద్భుతములు చేసే శక్తిని అనుమతిస్తాడనేది సరియైనది కాదు – క్రైస్తవులకున్న అద్భుత శక్తులు క్రొత్త నిబంధన రచన పూర్తి అవ్వడంతో (అంటే, యోహాను ప్రకటన వ్రాయడమనేది ముగించడంతో) అంతమయ్యాయనడానికి కావలసిన సూచనలన్నీ ఉన్నాయి.[32]

(2) అబద్ధ బోధకులు బూటకపు అద్భుతాలను ఉపయోగిస్తారు. "ధర్మ విరోధి" యొక్క రాకను గూర్చి పౌలు మాట్లాడినప్పుడు,[33] ఆ రాక "అబద్ధ విషయమైన సమస్త బలముతోను, నానావిధములైన సూచక క్రియలతోను, మహత్కార్యములతోను దుర్నీతిని పుట్టించు సమస్త మోసముతోను, నశించుచున్నవారిలో సాతాను కనుపరచు బలము ..." (2 థెస్సలొనీకయులకు 2:8, 9). "కల్పితమైన అద్భుతములు, సూచక క్రియలు, మహత్కార్యములని" NIV అంది.

(3) ప్రస్తావించబడిన "సూచక క్రియలు" విషయాన్ని ఎరిగినట్టు (ఎరుగకపోయినా) ప్రగల్భాలు పలికే ప్రామాణిక భాగమైయుంది (మతపరమైన, మతపరం కానిదైనా). మూకను ఒప్పించేదానికంటే వాటికి ఏ విలువా ఉండదు.

(4) ప్రతి "సూచక క్రియ" ప్రకృతి సంబంధమైన విధానంలో సాధింపబడవచ్చు. ఉదాహరణకు, ఆకాశంనుండి అగ్ని అనేదాన్ని ఆలోచించు: అగ్నిని పుట్టించడం ఎల్లవేళలా

సమూహాన్ని ఆనందింపజేయడంగానే ఉంటుంది. తెరిచినప్పుడు మంటలు మండే పుస్తకం నాయొద్ద ఉంది. పరీక్షింపబడే పరిస్థితుల క్రింద బయలు ప్రవక్తలు పైనుండి అగ్నిని పిలువలేకపోయారు (1 రాజులు 18), కాని వారి గుడులలో ఒకదానియందు మిథ్యను కలిగించడానికి వారికి సమయమిస్తే అలా కన్పించేలా చేయడానికి వారికి సమస్య ఉండకపోవచ్చు. ఒక "కన్పించని" తీగె, అధికంగా మంటను పుట్టించే సొల్యూషన్ కాంతిహీనమైన వెలుగు, నిప్పును మండించడానికి ఒకడు ప్రదర్శన యివ్వవచ్చు, మరియు – వయోలా! – ఒక "అద్భుతం" జరుగ సిద్ధంగా ఉంది!

సజీవమై మాట్లాడిన ప్రతిమ విషయం ఏమి? ఒక రాత్రి నేను టి.వి. లో చూచాను: కొయ్యతోను, బట్టతోను చేయబడిన ప్రాణంలేని ఒక రూపాన్ని పెట్టుకొని ఒకడు రంగంలోకి దిగాడు, దాన్ని తన మోకాళ్లమీద పెట్టుకొని, దానితో మాట్లాడనారంభించాడు – అది తిరిగి మాట్లాడింది! ఆ బొమ్మ దవడ కదిలింది; దాని కండ్లు తిరుగుతున్నాయి; దాని తల అటు యిటు తిరుగుతుంది; దాని నొసలు పైకెక్కబడింది. పెదవుల కదలిక కనబడి కనబడనట్టు ఉండి చమత్కారం చూపించేవానిని నేను వర్ణిస్తున్నాను. వెంట్రిలోక్విస్ప్ అంటే – పెదవుల కలయిక లేకుండ మాట్లాడగలిగే సామర్థ్యం – శబ్దం మరో చోటునుండి వస్తున్నట్టు కనుపరచే సామర్థ్యం – ఈ నైపుణ్యం బహు కాలంనుండి ఉంది. ప్రాచీన విగ్రహ పూజ యాజకులచే ఈ కళ సంపూర్ణం చేయబడినట్టు దానిపై అనేక గ్రంథాలున్నాయి.

ప్రతిమ మాట్లాడుతుందనే స్కామ్‌కు నేర్పు అవసరం లేకపోవచ్చు. ప్రాచీన పెర్గమమును టూర్ గ్రూపుతో నేను సందర్శించినప్పుడు, విగ్రహ సంబంధమైన బలిపీఠం క్రింద యాజకుడు దాగుకొనే స్థలం కన్పించింది. మాట్లాడే ట్యూబుచేత, ఆ బలిపీఠమే స్వయంగా మాట్లాడుతున్నట్టు ఆ పూజారి చేయగలడు.

ప్రతిమ కనబడినట్టు కనుపరచడానికి అనేక మార్గాలున్నాయి, దానికి ప్రాణం వచ్చినట్టు చేయడానికి అనేక మార్గాలున్నాయి. పాడుపడిపోయిన విగ్రహాలయాల్లో ఉన్న తాళ్లు, కప్పీలు లేక గిలకలు (పప్పెట్లను ఆడించేవానిలాంటి) పద్ధతులు కొన్నిసార్లు వినియోగింపబడినట్టు అనిపిస్తాయి.

ఆ దినాల్లోని ప్రజలు ఈలాటి ట్రిక్కులకు పడిపోతారనే సందేహం వస్తే, గారడీవాడైన సీమోను సంఘటనను ఒకసారి గుర్తుచేసికో: "తానెవడో యొక గొప్పవాడని చెప్పుకొనుచు, సమరయ జనులను విభ్రాంతిపరచుచుండెను. కొద్దివాడు మొదలుకొని గొప్పవాని మట్టుకు అందరు – దేవుని మహాశక్తి యనబడినవాడు ఇతడే అని చెప్పుకొనుచు అతని లక్ష్యపెట్టిరి" (అపొస్తలుల కార్యములు 8:9, 10)!

తప్పక, అలాటి మోసం ప్రాచీన దినాలలోనే ఉండియుంటుందని నీవు చెప్పవచ్చు! "వెలిగింపబడిన" ఈ దినాల్లో, విదితమైన అలాటి మోసానికి ఎవడు పడిపోడని నీవు తలంచవచ్చు. అది నిజమైయుండాలని నేను కోరుకుంటాను, కాని అది నిజం కాదు. "ప్రతి నిమిషానికి ఒక మోసగించేవాడు పుడుతున్నాడు" అని P. T. Barnum అన్నప్పుడు నిజమే చెప్పాడు.[34] బుద్ధిహీనతను సత్యమని అంగీకరించే మనుష్యులను చూస్తుంటే నేను ఆశ్చర్యపడక ఉండలేకున్నాను.

ప్రత్యేకమైన శక్తులున్నాయని చెప్పుకునేవారిచేత నేడు జనులు ఎంతగా మోసగింపబడుతున్నారో ఆ మార్గాలు నన్ను ఆశ్చర్యపరచుతున్నాయి. అనేకమంది మానసికమైనవాటికి లొంగిపోతారు, మరికొందరు "ఆత్మసంబంధమైన సలహాదారుల" చేతిలో పడిపోతారు – తాము కలిసికొన్న వ్యక్తుల యొక్క బహు సన్నిహితమైన వివరాలు తెలిసినవారైనట్టు వారు ట్రిక్స్ ఉపయోగిస్తారు. ఇంద్రజాలకమైన సాధనలు మరియు "వివరించలేని అగోచరమైన సంగతులు."

ప్రత్యేకంగా, క్రైస్తవ్యమనే పేరుతో (ట్రిక్కరి) మోసం జరుగుతుంది. అనేకమంది అబద్ధ బోధకులు అద్భుతాలు చేస్తున్నట్టు, అందులో మరి ముఖ్యంగా స్వస్థతలు చేస్తున్నట్టు చెప్పుకొంటున్నారు.[35] "మనస్సును చదువుతున్నానని" గతంలో చెప్పుకునేవారి ట్రిక్కును "స్వస్థపరచుతామని" చెప్పుకునేవారు ఉపయోగిస్తారు. "ఇక్కడ కూడియున్న ఒకనికి గాల్ బ్లాడర్ ట్రబుల్ ఉందని దేవుడు నాకు చెబుతున్నాడు" అని స్వస్థపరచేవారు మైండ్ రీడర్ ట్రిక్ ఉపయోగించి బహు సాధారణమైన నిశ్చయములేని ప్రతిపాదన చేస్తారు. ఆలాటి పేరు చెప్పబడని ఆ వ్యక్తి బాగైనట్టు చెప్తుతారు. సమానంగా లేని కాళ్లు సమానంగా కన్పిస్తాయనే సింపుల్ ట్రిక్ చేయవచ్చు. కోడ్స్ ద్వారాగాని ఎలెక్ట్రానిక్ ఎక్యుప్‌మెంటు ద్వారాగాని సమాచారాన్ని పంపుతూ మోసయుక్తమైన పెద్ద ఏర్పాట్లు కూడా చేయవచ్చు.

"లోకం మోసపరచబడకోరుతుంది" అని Sebastian Brant చెప్పినప్పుడు, అతడు సరిగా చెప్పాడు. నేను ఎంత కాలం బ్రదుకుతానో అంతకాలం అది నిశ్చయమని నేనంటాను.[36] Turin శవంమీద కప్పిన గుడ్డను చూడడానికి వేలాదిమంది పొర్లి వస్తారు.[37] ఒక విగ్రహం ఏడ్చినట్టు కన్పించితే వేలాదిమంది "ఆ ప్రతిమ చూచి ఆశ్చర్యపోతారు."[38] తమకు దర్శనం వచ్చిందని ప్రజలు చెప్పుకున్నమీదట విగ్రహాలు ఆవిష్కరించబడ్డాయి. భూమృగము తన ట్రిక్కుల సంచిలో యింకను ముంచుతునే ఉంటాడు.

అపవాది నేడు మనుష్యులను మోసగించే మార్గాలకు యోహాను మాటలను అప్పు తెచ్చుకుంటే, "అట్లు వ్రాయబడిన గ్రంథములకు భూలోకమైనను చాలదని నాకు తోచుచున్నది" (యోహాను 21:25 చూడు). సాతాను మోసగించే మార్గాలన్నిటిని వరుసగా చెప్పేదానికంటెను, మెలుకువ కలిగియుండుడని ప్రజలను ప్రోత్సహించడం శ్రేష్ఠమై ఉంటుంది – దేవుని వాక్యానికి భిన్నమైన దేనినైనా త్రోసిపుచ్చుడని జనులకు తెలపడం అతి ప్రాముఖ్యం!

ఈ అంశాన్ని మనం విడిచిపోకముందు, సాధ్యమైనంత ప్రాక్టికల్‌గా దీన్ని ఆలోచిద్దాం. "వారు ఎంత సులభంగా మోసగించబడ్డారు?" అని మనం యితరులను సూచించవచ్చు. నీవు యథార్థంగా ఉంటే, మత సంబంధమైన ట్రిక్స్‌తో ఒక వ్యక్తిని అపవాది మోసగించగలిగితే, మతేతర ద్వంద్వ పలుకులతో వాడు వందమందిని మోసగిస్తున్నాడు. ఏదో ఒక సమయంలో, మనలో ప్రతి ఒక్కరు, వాని అబద్ధాలకు పడిపోయినవారమని మనం అంగీకరించి తీరాలి. విజయవంతంగా వాడు మోసగించిన సంఘటనలు యిక్కడ యింకా ఉన్నాయి: "దేవుడు లేకున్నా, నీవు బాగానే బ్రదుకవచ్చు"; "ఈ జీవితమే నిజంగా లెక్కించగలిగినది. తరువాత దాన్నిగూర్చి నీవు ఆందోళనపడనవసరం లేదు." "ప్రాముఖ్యమైనవి – సాధనలు, సంపాదన." "యేసు కాకుండ దేవుని దగ్గరకు యితర

మార్గాలున్నాయి" అనేది ఆత్మను నాశనం చేసే అబద్ధం. (యోహాను 14:6; అపొస్తలుల కార్యములు 4:12 చూడు.)

"తనకు లేని శక్తి ఉన్నట్టు అతడు చెప్పుకుంటాడు" అని మన స్టడీలోని ఈ భాగానికి హెడ్డింగ్ ఉంది. నిన్ను ఆనందింపజేసే శక్తి అపవాదికి ఉన్నట్టు చెప్పుకుంటాడు, నిన్ను సంపూర్ణునిగా చేయగల శక్తి, నీ జీవితం ప్రయోజనకరంగా ఉండునట్టు చేసే శక్తి, యిలా అనడంలో వాడు అబద్ధమాడతాడు! అలాటి శక్తి వానికి లేదు. దేవునికి మాత్రమే అది ఉంది – ఎవరి హృదయాలు ఆయన మీద ఆనుకొంటాయో వారిని ఆయన పూర్ణ శాంతిగలవారినిగా చేస్తాడు.

"నా ప్రియ సహోదరులారా, మోసపోకుడి" (యాకోబు 1:16)!

## తాను యివ్వలేనివాటిని వాడు వాగ్దానం చేస్తాడు (13:16-18)

మన తరువాత అధ్యాయం మృగము యొక్క తర్కంతో కూడిన "గురుతుకు" సంబంధించిందైయుంటుంది. ఈ భాగం యిలా ఆరంభమౌతుంది, "కాగా కొద్దివారు గాని గొప్పవారు గాని, ధనికులు గాని దరిద్రులు గాని, స్వతంత్రులు గాని దాసులుగాని, అందరును తమ కుడిచేతిమీదనైనను తమ నొసటియందైనను ముద్ర వేయించుకొనునట్లు ... బలవంతము చేయుచున్నది" (16 వ.). (పేజీ 44 చూడు.)

ఆ దినాల్లో, బానిసలు మరియు యితరులు నిజంగానే తమ నొసటిమీదగాని చేతులమీదగాని ముద్ర వేయించుకునేవారు.[39]

> ప్రకటన గ్రంథం వ్రాయబడిన దినాల్లో రోమా నగరపు రాజ వీధిలో నీవు నడిచినట్టయితే, నీకు ఎదురుగా వచ్చే మనిషి నొసటిమీదగాని తన అరచేతిలోగాని తెల్లని ముద్ర కలిగినవాడైయుంటాడు. అతడు ఒకని బానిసయనిగాని, లేక తాను ధరించిన ముద్ర యొక్క దేవతా భక్తుడనిగాని సూచించడానికి, అక్షరాలుగాని, అంకెలుగాని వాని శరీరంలోనికి కాల్చబడియుంటాయి.[40]

"యేసు యొక్క ముద్రలు నా శరీరమందు ధరించియున్నాను" అని పౌలు అన్నప్పుడు తన మనస్సులో ఈ ఆచారం ఉండియుండవచ్చు (గలతీయులకు 6:17) – తన యాజమానుని సేవించడంలో పొందిన గాయపు మచ్చలు (2 కొరింథీయులకు 11:23-25).[41]

13:16, 17లోని "ముద్ర" అక్షరార్థమైన గురుతు అని కొందరు తలంచుతారు. "మృగము" అనే కార్టూన్ ట్రాక్ట్ నా దగ్గర ఉంది. ఆ చిన్న పుస్తకమంతటిలో మృగాన్ని వెంబడించినవారు "666"తో ప్రధానంగా పెయింట్ చేయబడ్డారు లేక నొసళ్లమీద – పచ్చ పొడిపించబడ్డారు. ఆ "ముద్ర" అమ్మకానికి, కొనుగోలుకు సంబంధించినదై ఉన్నందున (17 వ), "ముద్రను" వర్తకంలో ఉపయోగించే సింబల్‌గాను, బ్యాంక్ సంఖ్యగాను, సూపర్ మార్కెట్టులో బార్ కోడ్స్‌గాను,[42] సాంఘీక భద్రత సంఖ్య, వగైరాలాంటివిగాను కొందరు గుర్తించారు. (రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో, రేషన్

స్టాంప్స్ [stamps] "మృగము యొక్క ముద్రగా" కొందరు అమెరికావారు ఒప్పింపబడ్డారు.)

ఆది క్రైస్తవులకు ఈ వ్యాఖ్యానాలేవీ అర్థ సహితంగా ఉండవు.[43] సందర్భంలో, 7వ అధ్యాయంలో మనం చదివిన దేవుని "ముద్రకు" నకిలీగాను – మృగము ప్రతిగాను నిలిచియుంది: (1) దేవుని ముద్ర 144000 అనే సంఖ్య "నమ్మకస్థులనందరిని సూచిస్తుంది"; వారిలో ఏ ఒక్కరిని కూడ మరచిపోలేదు. అలాగే, ఆ మృగము యొక్క ముద్ర "కొద్దివారుగాని గొప్పవారుగాని, ధనికులుగాని దరిద్రులుగాని, స్వతంత్రులుగాని దాసులుగాని" అందరిమీదను ఆ ముద్ర వేయబడింది; భూనివాసులలో ఏ ఒక్కడును తప్పించుకోలేదు. (2) 144,000 మందికి "వారి నొసళ్లయందు" ముద్రించబడింది (7:3), మృగమును అనుసరించినవారికి "తమ కుడిచేతిమీదగాని, నొసళ్లయందుగాని దాని ముద్ర వేయబడింది." (3) ముద్ర దేవునికి చెందినవారైనట్టు, వారు దేవునిచే కాపాడబడ్డారు, దేవుని విధానాన్ని వారు సద్వినియోగం చేసికొన్నారు – ప్రత్యేకించి వారి శ్రమపట్ల ఆయన దృక్పథం. గుర్తును భూనివాసులమీద వేయగా, వారు మృగం యొక్క సొత్తయ్యారు, వాని భద్రత క్రింద ఉన్నట్టు, వాని శీలాన్ని వారు అలవరచు కొంటారు,[44] ముద్ర (seal)ను గూర్చి మనం చదివినప్పుడు, అది అక్షరార్థమయ్యింది కాదని నొక్కి చెప్పాం – ఆలాటిదే గుర్తు (mark) కూడా.

బైబిలు కాలంలో, ముద్రలు అనేక రకాలుగా ఉద్దేశింపబడ్డాయి, కాని 7వ అధ్యాయంలో నొక్కి చెప్పబడింది కాపుదల. అలాగే, మనుష్యులు మృగము యొక్క గుర్తును పొందినప్పుడు, మృగము వారికి కాపుదల యిస్తుందని గుప్తం చేయబడింది. ఏదియెలాగున్నా, తాను యివ్వలేనివాటిని అపవాది తప్పక వాగ్దానం చేస్తాడు.

ప్రస్తుతానికి, ఆ మృగము తన వాగ్దానాలను నెరవేర్చగలిగినట్టున్నాడు: "ఆ మృగము పేరైనను దాని పేరిట సంఖ్యయైననుగలవాడు తప్ప, క్రయ విక్రయములు చేయుటకు మరి యొకనికి అధికారము లేకుండునట్లును అది వారిని బలవంతము చేయుచున్నది" (17 వ.). ఆ "గుర్తు" ముద్ర, అనగా "ఆ మృగము పేరైనను దాని పేరిట సంఖ్యయైనను." "ఆ సంఖ్య" సంగతి తరువాత పాఠంలో చర్చించుదాం. ఆ దినాన ఒకడు ఏమైయున్నాడో దానికి అతని పేరే "గురుతుగా" నిలిచియుందని గుర్తుంచుకోవాలి. మృగము యొక్క పేరుతో ముద్రించబడడమంటే మృగము వలె రూపొందుట.

"ఆ గురుతు" ఉన్నవాడు తప్ప మరి ఎవడును కొనుటగాని అమ్ముటగాని చేయకూడదు. వర్తకం చేయు పౌరులకు ఈ చట్ట బద్ధమైన డాక్యుమెంట్స్ అవసరమని కొందరు తలంచుతారు. "చక్రవర్తికి ఆరాధన [ప్రతిమకు పూజ చేసినవారు] దానికి రుజువుగా సర్టిఫికెట్లు యివ్వబడినది పురావస్తు శాస్త్రం వెలుగులోనికి తెచ్చింది."[45] Merrill C. Tenney ఈ లోక భావనను యిచ్చాడు:

> పలువురు చక్రవర్తుల క్రింద, వ్యాపారపు డాక్యుమెంట్లు అన్నీ ప్రభుత్వపు ఆమోద ముద్ర పొందవలసియుండింది, అది లేకుండ లావాదేవీలు పనికిరానివైయుంటాయి. దృఢ పత్రాలు స్థానిక అధికారులచే వర్తింపచేయబడ్డాయి, కొన్నిసార్లు ఏలుతున్న కైసరు ఆరాధనకు సంబంధించి ఆయా పట్టణాల్లోని పూజారులవలన వర్తింపజేయబడ్డాయి.[46]

బహిష్కరణ బహు సాధారణ స్వభావముగలదైయున్నట్టు యితర పండితులు తలంచుతారు: క్రైస్తవుడు ప్రతిమకు నమస్కరించనప్పుడు సమాచారం వ్యాపించేది, వర్తకులు వానితో వ్యవహరించడానికి నిరాకరించేవారు. అన్య దేవతలతో సంబంధం కలిగియున్న వ్యాపార సంస్థానాలనుండి మనస్సాక్షిగల క్రైస్తవులు తమ్మును దూరంగా ఉంచుకునేవారు. ఆర్థికపరమైన బహిష్కరణ ఏ రూపంలో జరిగినా,[47] క్రైస్తవులకు వారి కుటుంబాలకు విషాదకరమైన భవిష్యత్తును 13:17 చిత్రించింది.

ఈ విధంగా మనం 18వ వచనానికి వచ్చాం, "ఇందులో జ్ఞానము కలదు" అంటూ దాన్ని ముగిస్తుంది. "యిది జ్ఞానమునకు పిలుపునిస్తుంది" అని NIV అంటుంది. అర్థం చేసికోగల జ్ఞానమున్నవారికి ఈ సందేశం పంపబడింది – విషయాలమీద వ్యత్యాసమైన దృక్పథాన్ని కలిగించే సమాచారం. జ్ఞానమునకున్న ఒక బైబిలు నిర్వచనం – "దేవుడు చూచినట్టు సంగతులు చూడగలగడం."

గత పాఠం యొక్క ఆరంభంలో, ఒక్కొక్క మృగము పరిచయం చేయబడిన తరువాత, పరిశుద్ధాత్మ ప్రోత్సహించే క్లుప్తమైన సందేశాన్ని యిస్తాడని నేను సూచించాను. సముద్ర మృగం పరిచయం చేయబడిన పిమ్మట అభయం 13:9, 10లో యివ్వబడగా, భూ మృగము యొక్క వర్ణనానంతరం 18వ వచనంలో ప్రోత్సాహకరమైన వర్తమానం యివ్వబడింది: "బుద్ధిగలవాడు మృగముయొక్క సంఖ్యను లెక్కింపనిమ్ము; అది యొక మనుష్యుని సంఖ్యయే; ఆ సంఖ్య ఆరువందల అరువదియారు; ఇందులో జ్ఞానము కలదు."

ప్రకటన గ్రంథంలో ఈ వచనం బహు గూఢమైనదిగా భావింపబడుతుంది. ఈ వాక్యానికి జనాభిమానం పొందిన వ్యాఖ్యానంలో ఒకటి – యోహాను ఒక విప్పుడు కథను పెట్టి – 666 అనే సంఖ్యకు ఒక వ్యక్తి పేరును *gematria* అనే విధానంలో తీర్మానించినట్టు చెప్పబడింది.[48] ఇది ఒక చిక్కైన పద్ధతి – ఎంత చిక్కైనదంటే, దీనిమీదనే ఒక పాఠం వేరుగా చూడాలి.[49] ఇప్పటికి, నేను Martin Franzmannతో ఏకీభవిస్తున్నానని చెప్పితే చాలు. అతడిలా అన్నాడు: "యోహాను ఒక చిక్కు సమస్య పెట్టియుంటే, దాన్ని పరిష్కరించడానికి ప్రయత్నించే ఏ నవీన పద్ధతియు పూర్ణంగా ఒప్పించలేవు."[50] ఈ క్రింది సంగతులను ఆలోచించు:

(1) ప్రకటనలో ఎక్కడ కూడ సంఖ్యలు ఎప్పుడు విప్పుడు కథలుగా ఉపయోగించ బడలేదు. అలాటప్పుడు "666ను" మాత్రం యిక్కడ ఎందుకు ఆ విధంగా భావించాలి? గ్రంథంలో యితర చోట్ల సంఖ్యలు సింబాలిక్‌గా భావించబడ్డాయి. "666ను" మాత్రం సింబాలిక్‌గా ఎందుకు భావించకూడదు? "అపొకలిప్సే సింబల్స్ గ్రంథం కాని, విప్పుడు కథల గ్రంథం కాదు!"[51]

(2) మొత్తంమీద ప్రకటన ఉద్దేశం ఓదార్చుడం, విప్పుడు కథను వేసినంత మాత్రాన ఓదార్పు ఎలా కలుగుతుంది – విప్పుడు కథను పరిష్కరించి ఒకని పేరును కనుగొన్నా ప్రయోజనమేముంటుంది? యోహాను గేమ్స్ ఆడడంలేదు. అతని ఉద్దేశం భ్రమపరచడం కాదు ఆదరించడం; తికమక పెట్టడం కాదు, శాంతింపజేయడం, ఎరుగలేనిదాన్ని ముందుంచడం కాదు, ప్రోత్సాహాన్ని ప్రసాదించడమే.

18వ వచనం యొక్క ఉద్దేశం క్రైస్తవులను ప్రోత్సహించడానికని – గ్రంథం యొక్క సందర్భం రెండు చిట్కాలనిస్తుంది. అందులో మొదటి చిట్కా – "అది మనుష్యుని సంఖ్యయే" అనేది. ప్రకటనలో వేరొక చోట అదే మాట "మనుష్యుని" అని తర్జుమా చేయబడింది (21:17).[52] గలతీయులకు 1:11; 3:15ల్లోను యింకా యితర భాగాల్లోను ఆ ప్రయోగం "సామాన్యంగా మానవజాతిని" సూచించడానికి వినియోగించబడింది; "అది ఒకానొక వ్యక్తి యొక్క సంఖ్యయని యోహాను భావించలేదు"; "అది మనిషిని సరిగా సూచించే సంఖ్యయేనని అతడు భావించాడు!"[53] మరోవిధంగా చెప్పాలంటే, ఆ మృగము సంఖ్య ఒక దేవత సంఖ్య కాదు సరిగదా, అది సూపర్‌మేన్ సంఖ్య కూడ కాదు. అది కేవలం మనుష్యుని సంఖ్యయే. వారు ఎంత శక్తివంతులైనాసరే, ఏ వ్యక్తిగతపు మనిషిగాని లేక గుంపుగాని సర్వశక్తుడగు దేవునికి వ్యతిరేకంగా నిలువనేరరు! (2 దినవృత్తాంతములు 20:6 చూడు.)

రెండవ చిట్కా ఏమంటే, మృగానికి యివ్వబడిన సంఖ్య: "666." ఈ సంఖ్య యొక్క అర్థం చెప్పడానికి, "6" అనే అంకె యొక్క ప్రాథమిక సింబాలిక్ అర్థంతో ఆరంభించు. "7" పరిపూర్ణతను సూచిస్తుంది. "ఆరు" "ఏడింటికి" ఒకటి తక్కువ – అపరిపూర్ణత లేక దుష్టత్వం. మరల, "ఆరు" దాదాపు ఏడు గనుక, "ఆరులో" మోసం గుప్తం చేయబడింది.

ప్రకటనమీద క్లాసులో నేను ఉపదేశించేటప్పుడు, నేను కొన్నిసార్లు కన్పించే ప్రదర్శనను ఉపయోగిస్తాను: ఏడు నాణేలు నా చేతిలో లెక్కిస్తాను. నా చేతులు వెనుకకు పెట్టి ఒక నాణ్యాన్ని తీసికొంటాను లేదా ఏమీ చేయను. నా చేతిని వెనుకకు పెట్టి మరల ముందుకు తీస్తాను, క్లాసులోనివారికి ఆ నాణేలను చూపిస్తాను. ఆ నాణేలను నేను కదిలిస్తూ ఉంటాను. నా చేతిలో ఎన్ని ఉన్నాయో చూడ కష్టంగా ఉండేలా చేస్తాను. అప్పుడు నా చేతిలో ఆరున్నాయో, ఏడు ఉన్నాయో ఊహించండని వారిని అడుగుతాను. దీన్ని నేను పలుమారులు చేస్తాను. కొన్నిసార్లు ఆరు నాణేలతోను, మరికొన్నిసార్లు ఏడు నాణేలతోను ఈ పని చేస్తాను. నా విద్యార్థులు తప్పుగా ఊహించడంతో, ఏడులాగానే కన్పించే ఆరు – ఎలా మోసంగా ఉండవచ్చునో ప్రదర్శిస్తాను.

చివరిగా, "6" అనే అంకె వైఫల్యాన్ని ముందుగా చెప్పడానికి ఉపయోగింపబడుతుంది – "ఏడుగా" ఉండడానికి అది ఎంతగా కోరుకున్నా, "ఆరు" ఎప్పుడైనా "ఆరే." (ఏడు రూపాయల వద్ద స్థిరంగా రేటు ఫిక్స్ చేయబడితే, ఆరు రూపాయలు దాన్ని కొనలేదు.)

"6 నందు" పొదుగబడిన భావాన్ని మిశ్రితం చేయి. బైబిలుకు సంబంధించి, ఏ విషయమైనా ముమ్మారు చెప్పినప్పుడు, దాని శక్తి శిఖరాగ్రాన్ని చేరుకుంటుంది. మూడు "ఆర్లు" దుష్టత్వము లేక మోసము యొక్క సంగ్రహమైయుంది. అయితే "యిక్కడ జ్ఞానముంది": అది పతనము యొక్క సంగ్రహము కూడ! చివరిలో, "666" "భంగము మీద భంగము, భంగము మీద భంగము అయ్యింది."[54]

తాను ఎన్నడూ యివ్వలేనివాటిని అపవాది వాగ్దానం చేస్తాడని ఈ సంఖ్య తేటైన గాత్రంతో ప్రకటిస్తుంది! అబద్ధ ప్రవక్తకు గొర్రెపిల్ల యొక్క ఆకారం ఉండవచ్చు. గొఱ్ఱెపిల్ల తన ముద్రను ప్రసాదించినట్టుగా, తాను కూడా తన గురుతును యివ్వగలిగియుండవచ్చు.

ఏదియెలాగున్నా, చివరకు తాను గొఱ్ఱెపిల్ల కాలేదు గదా. చివరికి వాని గురుతు కేవలం గురుతు మాత్రమే. కడకు, తన్ను వెంబడించినవారు కాపుదల లేకుండ నిత్యత్వానికి వెళ్లతారు!

దేవుని ముద్ర తనవారిమీద ఉంది,
తన గొర్రెలన్నీ భద్రంగా ఉన్నాయి;
దుష్టుడు ఎంతైనా బాధింపవచ్చు,
కాని దేవుడు తప్పక కాపాడతాడు.

నమ్మికయుంచనివారి స్థితి అట్టిది కాదు
దేవుని సొంత పరిశుద్ధ కుమారునియందు;
చేతులమీదను నొసళ్లయందును వారికి గురుతు ఉంది,
అయితే అది దుష్టునినుండి కలిగేది.

లోకపు అతి చీకటి రాత్రి వస్తుంది,
ఏ నిరీక్షణా కిరణం చొచ్చుకొని రాదు;
ఇప్పుడు ఆయన చెంతకు పారిపో – ఆయన నీ కొరకు
దేవుని భద్రతా స్థలమైయుంటాడు.[55]

"నా ప్రియ సహోదరులారా, మోసపోకుడి" (యాకోబు 1:16)!

## ముగింపు

ఈ పాఠంలో మతసంబంధమైన మోసాన్ని గూర్చి మాట్లాడుకున్నాం. ప్రజలు మోసగించబడడం విషాదకరం. "ఏ విధముగానైనను ఎవడును మిమ్మును మోసపరచ నియ్యకుడి" అని పౌలు తెలిపాడు (2 థెస్సలొనీకయులకు 2:3ఎ). తమ్మును తాము మోసగించుకొనేవారి విషయంలో యింకా దుఃఖకరమైనది. "మీ సొంత హృదయములను మోసపరచకుడి" అంటూ యాకోబు 1:26 అంటుంటే, "మనలను మనమే మోసపరచు కొందుము" అని 1 యోహాను 1:8 అంటుంది. (సామెతలు 14:12 కూడ చూడు.)

తాను క్రైస్తవుడు కాక పూర్వం అపవాది తన్ను మోసగించగలిగినట్టు పౌలు అంగీకరిస్తున్నాడు:

> ఎందుకనగా మనము కూడ మునుపు అవివేకులమును అవిధేయులమును మోసపోయినవారమును నానావిధములైన దురాశలకును భోగములకును దాసులమునై యుండి, దుష్టత్వమునందును అసూయయందును కాలముగడుపుచు, అసహ్యులమై యొకనినొకడు ద్వేషించుచు ఉంటిమి గాని మన రక్షకుడగు దేవుని యొక్క దయయు, మానవులయెడల ఆయనకున్న ప్రేమయు ప్రత్యక్షమైనప్పుడు మనము నీతిని అనుసరించి చేసిన క్రియలమూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను. ... ఆ పరిశుద్ధాత్మను మన రక్షకుడైన యేసుక్రీస్తు ద్వారా ఆయన మనమీద సమృద్ధిగా కుమ్మరించెను (తీతు 3:3–6).

నీవు సాతానుచే మోసపరచబడినట్లయితే, అపవాది అబద్ధాలను మ్రింగకుండుటకు తీర్మానించుకో. నీవు నీ కండ్లు తెరిచి, నీ మనస్సును మేల్కొల్పవలసియున్నావు. ఏ భావననైనా దేవుని వాక్యంచే పరీక్షించడానికి నీవు తీర్మానం చేసికొనియుండాలి. ప్రభువుకు లోబడాలని నీవు తీర్మానించుకొనియుండాలి – అది నీవు యిప్పుడే చేయవలసియుంది![56]

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

గత పాఠంనుండి చార్టు ఉపయోగించు – అది ఆది సంఘ దినాల్లో రెండవ మృగం ఎవరికి ప్రాతినిధ్యం యిచ్చింది, నేడు వాడు దేనికి ప్రాతినిధ్యం యిస్తున్నాడు.

ఏడు నాణెముల ప్రదర్శనం నీవు యివ్వ కోరవచ్చు. గొఱ్ఱెపిల్ల యొక్క ముద్రకును, మృగము యొక్క గురుతుకును వ్యత్యాసం చూపించే చిన్న చార్టు వేయవచ్చు.

"అబద్ధ ప్రవక్త" అని ఈ పాఠానికి పేరు పెట్టవచ్చు. Merrill C. Tenney యొక్క అవుట్‌లైన్ యివ్వవచ్చు: (1) వాని వ్యక్తిత్వం, (2) వాని శక్తి, (3) వాని భాగం.[57] Charles Ryrie అనుసరించిన మరొక అవుట్‌లైన్ యిలా ఉంది: (1) వాని ఆకారం, (2) వాని గురి, (3) వాని అధికారం, (4) వాని వేదన.[58]

సూచనలు

[1]20:10 చూడు. అపవాది మోసగించువాడనేది నొక్కి చెప్పబడింది. "నీ శత్రువుని ఎరుగు" అనే పాఠమును ప్రకటన, 3లో చూడు. [2]19:20 కూడా చూడు. [3]భూమిలోనుండి వచ్చిన మృగము అనేదానికి ఏదైనా ప్రాముఖ్యత ఉండియుంటే, దాని ఆరంభం భూమిపై ఉండొచ్చు, పరలోకం మాత్రం కాదు. (యోహాను 3:31; యాకోబు 3:15 చూడు.) మొదటి మృగము సముద్రంలోనుండి వచ్చిందన్నా, రెండవది భూమినుండి వచ్చిందన్నా పెద్ద వ్యత్యాసం ఉండకపోవచ్చు. దానియేలు దర్శనములోని మృగమైతే, మొదట్లో అవి సముద్రములోనుండి వచ్చినట్టును (దానియేలు 7:3); తరువాత అవి భూమినుండి వచ్చినట్టును (దానియేలు 7:17) చెప్పబడ్డాయి; "సముద్రము," "భూమి" అనేవి పర్యాయ పదాలుగా వినియోగించబడ్డాయి. దర్శనంలో "భూమిలోనుండి వస్తున్నాయంటే" మనకు ఐడియా లేదు. భూ మృగము యొక్క ప్రవేశం తక్కువ – లేక ఎక్కువ – డ్రమాటిక్ – నేను చిత్రించినదానికంటె ఉండవచ్చు. యోహాను ఏమి "చూచాడో" దాన్ని చూడ ప్రయత్నించుమని ప్రోత్సహించుతున్నా – యోహాను మీద ఉన్న ఆ దర్శన ప్రభావమే నీ మీద కూడ ఉండునట్లు. [5]కొద్ది వివరాలు యివ్వబడినందున, Brian Watts, నేను మా ఊహను ఉపయోగించవలసి వచ్చింది. భూ మృగం గూర్చి Brian గారి వర్ణన ఈ పుస్తకంలో చూడు. [6]ఘటసర్పానికి 10 కొమ్ములుంటే (12:3), సముద్ర మృగానికి 10 కొమ్ములున్నాయి (13:1) కాని భూ మృగానికి రెండు కొమ్ములు మాత్రమే ఉన్నాయి. "రెండవ" సంఖ్య యొక్క ప్రాముఖ్యతను గూర్చి "ఉరుముతున్న డెక్కల ధ్వనులు" అనే పాఠమును ప్రకటన, 3లో చూడు. [7]దీన్ని సూచించడానికి, భూ మృగానికి సర్పము యొక్క నాలుక తోక యిమ్మని Brianన్ను అడిగాను. కట్ల పాము తోక, నేను ఎదుగుతున్నప్పుడు బహుగా భయపడిన పాము అదే. [8]తమ స్వదేశాల్లో మతపరమైన అణచివేత క్రింద బాధపడిన మా పితరులు, మతాన్ని అనుసరించడంలో దేశం యొక్క జోక్యం తగ్గింపబడాలని కోరారు. అందువలన, U.S. రాజ్యాంగ చట్టం సవరణ యిలా అంటుంది: "మత స్థాపన విషయంలో కాంగ్రెస్ ఏ చట్టము చేయదు, లేదా దాని స్వాతంత్ర్యాన్ని నియంత్రించదు … ." [9]"దాని సమక్షంలో" మృగము యొక్క ఆదేశాన్ని జరిగించడానికి ఆతురత కనుపరచుతుంది. ప్రవక్త "దేవుని సన్నిధానంలో" ఉన్నప్పుడు అతడు దేవుని చిత్తాన్ని జరిగించడానికి సిద్ధంగా ఉన్నాడు. [10]ప్రకటనలో "భూ నివాసులు" అవిశ్వాసులను, క్రైస్తవేతరులను సూచిస్తుంది.

[11]"చావు దెబ్బ [తగిలి] బాగుపడడం" అనేది మృగానికి ఉన్న విశేష లక్షణమైయుంది (13:3, 12, 14). దెబ్బను గూర్చిన సాధ్యమైన వివరణలకు గత పాఠం చూడు. [12]"ప్రతిమ" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం *eikon,* "icon" అనే పదం యిక్కడనుండి వస్తుంది. [13]M. Robert Mulholland Jr., *Revelation: Holy Living in an Unholy World,* Francis Asbury Press Commentary, gen. ed. M. Robert Mulholland Jr. (Grand Rapids, Mich.: Francis Asbury Press, 1990), 236. [14]నల్ల గుర్రంపై ఉన్నవాని గూర్చిన వివరాలను చూడు. [15]చక్రవర్తి ప్రతిమకు నమస్కరింపని ఏ క్రైస్తవునికైనా మరణ దండన విధింపబడవచ్చు. ఏదియేలాగున్నా, కొన్ని స్థలాల్లో చట్టం కఠినంగా అమలు చేయబడినట్టు కొన్ని చోట్ల అమలుచేయబడలేదు. (చట్టం ఎప్పుడు అలాగే ఉంటుంది) అందువలన నమ్మకమైన క్రైస్తవులందరు చంపబడలేదు. మినహాయింపు లేకుండా దాదాపు అందరు శ్రమ అనుభవించినా. [16]"తిలకించి, ఆలకించి, మరియు నేర్చుకో" అనే పాఠమును చూడు. [17]Bruce M. Metzger, *Breaking the Code: Understanding the Book of Revelation* (Nashville: Abingdon Press, 1993), 75. [18]Ray Summers, *Worthy Is the Lamb* (Nashville: Broadman Press, 1951), 178. E. G. Hardy, *Christianity and the Roman Government* (New York: Macmillan Co., 1925) మూలంగా Summers యిచ్చాడు. కైసరు యొక్కయు, సామ్రాజ్యము యొక్కయు పూజను వృద్ధి చేసిన కౌన్సిల్స్ యొక్క వివరణ Sir William Ramsay యిచ్చాడు, *The Letters to the Seven Churches* (New York: Hodder and Stoughton, 1904). [19]Frank Pack, *Revelation,* Part 2, The Living Word Series (Austin, Tex.: R. B. Sweet Co., 1965), 11. [20]Pliny *Epistulae* 96, trans. R. H. Bainton. Quoted in Roland H. Bainton, *Christendom,* vol. 1 (New York: Harper & Row, 1966), 57. ఈ ఉత్తరం క్రీ.శ. 111–13 ప్రాంతంలో వ్రాయబడింది.

[21]Albert H. Baldinger, *Preaching From Revelation: Timely Messages for Troubled Hearts* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1960), 68. [22]Martin H. Franzmann, *The Revelation to John* (St. Louis, Mo.: Concordia Publishing House, 1976), 96. [23]William Barclay, *The Revelation of John,* vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1976), 98. [24]4వ వచనం ప్రకారం, మృగాన్ని (చక్రవర్తిని) పూజించడం ఘటసర్పాన్ని (అపవాదిని) ఆరాధించడమే. మన సమాజంలో "దయ్యపు ఆరాధన" అని వార్తా పత్రికలు రిపోర్టు యివ్వడంతో కలతచెందిన నా స్నేహితులు ఉండేవారు. విగ్రహ సంబంధమైన దానిలో చిక్కుబడిన ప్రతి వ్యక్తియు అదే చేస్తున్నాడని వారు గ్రహించలేదు, దేవుడైన ప్రభువును సేవించడానికంటె యితర ప్రాధాన్యతలను ఉంచుకునేవారు "విగ్రహారాధకులే." [25]విగ్రహారాధనకు సంబంధించిన సమాచారం కొరకు, రోమా 1:21–23, 25; 1 యోహాను 5:21లను చూడు. [26]Baldinger, 69. [27]Homer Hailey, *Revelation: An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1979), 293. [28]11:3–14ను మనం చదివినప్పుడు, ప్రస్తావించబడిన అద్భుతములు దేవుని ప్రసన్నతకు సహాయమునకు సింబాలిక్‌గా ఉన్నాయని తీర్మానించుకున్నాం. అయినా, మొదటి శతాబ్దపు కాలంలో, దైవప్రేరేపితమైన వక్తలు అద్భుతాలు చేయగలిగారు (మార్కు 16:17–20). ఆ అద్భుతాలు ప్రకటింపబడిన వాక్యాన్ని స్థిరపరచాయి (హెబ్రీయులకు 2:3, 4). ఆ అద్భుతముల రికార్డు నేడు అదే పనిని జరిగిస్తుంది (యోహాను 20:30, 31). [29]ఈ లేఖనంలో, అబద్ధ ప్రవక్త భూనివాసులను, భూమిమీదనే తమ హృదయాలను కేంద్రీకరించిన అవిశ్వాసులను మాత్రమే మోసగించగలిగాడు – క్రైస్తవుని ఆలోచనలు భూమిమీద కేంద్రీకరింపబడలేదని సూచిస్తుంది. క్రైస్తవుని హృదయం భూమిమీద లగ్నమైయుంటే, అతడు కూడ సాతానుచే మోసగింపబడతాడు. [30]"రోమా అధికారి, మతపరమైన అధికారాల్లో రాష్ట్ర గవర్నరు ఒక దేవాలయంలో కైసరు ప్రతిమను ఆవిష్కరించినప్పుడు, ప్రజలను యింప్రెస్ చేయడానికి గుడుల్లో సూచక క్రియలు, మహత్కార్యాలు చేయబడతాయి" (Edward Myers, *After These Things I Saw: A Study of Revelation* [Joplin, Mo.: College Press Publishing Co., 1997], 241).

[31]Adela Yarbro Collins, *The Apocalypse* (Wilmington, Del.: Michael Glazier, 1979), 96. [32]"పరిపూర్ణమైనది వచ్చినప్పుడు" అద్భుత శక్తులు ఆగిపోతాయని 1 కొరింథీయులకు 13 ఉపదేశిస్తుంది (10 వ.). ఆది భాషలో "పరిపూర్ణమైనది" నపుంసక లింగంలో ఉండి, దేవునినుండి కలిగే ప్రత్యక్షత "పరిపూర్ణమైనది" లేక "సంపూర్ణమైనది" అని సూచిస్తుంది (యాకోబు 1:25 చూడు). ప్రకటన కడపటిగా వ్రాయబడిన గ్రంథమైయున్నందున, యిది క్రొత్త నిబంధనను పూర్తిచేస్తుంది. క్రొత్త నిబంధన రచనలన్నీ ప్రచారంలో ఉండి, ఏకంగా కూడ్చలేక చేర్చబడడానికి సమయం పట్టిందనుకో. కేవలం అపొస్తలులు మాత్రమే అద్భుతములు చేయు శక్తిని యితరులకు యివ్వగలరు. అపొస్తలులును, అపొస్తలులు ఎవరి

మీద చేతులుంచి ప్రార్థించిరో వారును చనిపోయి నప్పుడు, భూమిమీద అద్భుతములు నిజంగా చేయ శక్తి యింకెవరికినీ ఉండదు. [33]ప్రకటన, 3లో " 'క్రీస్తు విరోధి' మరియు ప్రకటన" అనే పాఠములో 2 థెస్సలొనీకయులకు 2:8లోని "ధర్మ విరోధిని" గూర్చిన వివరాలు చూడు. [34]Phineas Taylor Barnum (1810-91). Barnum and Bailey Circusలో మనగాడి అమెరికా షోమన్. [35]అద్భుతంగా స్వస్థతలను నమ్మేవారంతా ఫ్రాడ్ అని నా ప్రతిపాదనలు గుప్తం చేయబడకూడదు. చారిస్మాటిక్ ఉద్యమంలో నా స్నేహితులున్నారు వారు యథార్థపరులని నేను నమ్ముతాను – యథార్థంగా అపార్థం చేసికొన్నారు కాని యథార్థవంతులే. దీనికి భిన్నంగా గొప్ప "హీలింగ్ ప్రదర్శనలు" చేసేవారు మోసంతో నింపబడ్డారు. నేను తీర్పరిగా ఉన్నట్టయితే, నేను దేవుని క్షమాపణ వేడుకుంటాను. [36]Sebastian Brant (c. 1458-1521), *The Ship of Fools* (1494); quoted in John Bartlett, *Bartlett's Familiar Quotations,* 16th ed., gen. ed. Justin Kaplan (Boston: Little, Brown and Co., 1992), 135. [37]యేసు సిలువవేయబడిన తరువాత ఆయన దేహంచుట్టు చుట్టినట్టు ఊహించేదానిపై నా వద్ద ఫైలునిండా సమాచారముంది. అది నిజమని చెప్పడానికి ఆధారమేమియు లేదు: (1) శవంమీద కప్పినట్టు చెప్పబడే గుడ్డ సమయానికి క్రొత్త నిబంధన కాలానికి సంబంధం లేదు. (దాని చరిత్ర క్రీ.శ. 1171 ముందు కాన్‌స్టాంటినోపుల్ [ఇప్పుడు ఇస్తాంబుల్] తెలియబడలేదు.) (2) సువార్త రికార్డుల ప్రకారం, యేసు ఈలాటి శవపు గుడ్డతో చుట్టబడలేదు. (3) ఆ స్వరూపం యేసు స్వరూపమని రుజువు చేసే విధానమే లేదు. (ఆ దినాలలో ఆయనను మాత్రమే అలా తప్పుగా ఉపయోగించినవారు కాదు.) పూజింపబడే ఒక వస్తువుగా దేవుడు ఆలాటి జ్ఞాపక చిహ్నాలను ఉంచుతాడని నమ్మడానికి ఎట్టి ఆధారము లేదు. [38]ఒక ప్రతిమ ఏడ్చుతున్నట్టుకాని, రక్తం కార్చినట్టుకాని కనబడినప్పుడు, ఆలాటిదాన్ని వివరించడానికి వ్యతిరేకమైన అవకాశాలున్నాయి – వాతావరణం కంటె ఎక్కువ చల్లగా ఉన్న వస్తువులకు సహజమైన స్వేద ఉండే అవకాశముంది. [39]అవిధేయులైన బానిసలు, జయింపబడిన సిపాయిలు ముద్రింపబడతారు. [40]Merrill C. Tenney, *Proclaiming the New Testament: The Book of Revelation* (Grand Rapids, Mich.: Baker Book House, 1963), 68.

[41]"గుర్తు" బానిసలపై వేసే గురుతు కాదు, నాణెముల మీద ఉండే ముద్రలు, డాక్యూమెంటు మీద వేసే ముద్రలని కొందరు తలంచుతారు. [42]A "bar code," లేక "సార్వత్రిక ఉత్పత్తుల కోడ్" వెడల్పులో వ్యత్యాసంగా ఉండే ఎదురు గీతలు. Pack మీద ముద్రింపబడి స్టోరువద్ద ఎలక్ట్రానిక్ పరికరంతో "చదువబడతాయి." "కోడ్" ఆ ప్రోడక్ట్ పేరు, దాని వెల, దాన్ని గూర్చిన యింకా యితర సమాచారం అందిస్తుంది. [43]ప్రస్తావించబడే యితర ఆలోచనలు కూడ నిరాకరించబడాలి. (ఆదివారపు) ఆరాధన "మృగము యొక్క గుర్తు" అని వ్యాఖ్యానించే సెవెంత్ డే ఎడ్వెంటిస్టుల విపరీత వాదన ఉంది. [44]నొసళ్లయందు గురుతు వేయబడడం వారి ఆలోచనలు ప్రభావితమయ్యాయని; చేతిమీద గురుతు వేయబడడం కార్యముల మీద ప్రభావితమయ్యాయని సూచింపబడింది. [45]Pack, 11. W. B. West Jr.'s commentary ఈ మాటల సర్టిఫికెట్ కలిగియుంది (*Revelation Through First Century Glasses,* ed., Bob Prichard [Nashville: Gospel Advocate Co., 1997], 95). [46]Tenney, 66. [47]చక్రవర్తి తన దైవికమైన బిరుదుతో కనబడినందున క్రైస్తవులు కనీసం నాణెములను సహితం ఉపయోగించడానికి వెనుకాడేవారని కొందరు రచయితలు తలంచుతారు. ఇది కూడా వారిని ఆర్థికంగా దెబ్బతీసియుంటుంది. [48]ఈ విధానాన్ని వెయ్యేండ్ల పరిపాలననావాదులు ఉపయోగించరు ఎందుకంటే, మృగము యోహాను దినాల్లో ఉన్నట్టు సూచించడానికి కూడ వారు యిష్టపడరు. భవిష్యత్తులో ఎప్పుడో సూపర్ బీయింగ్ వస్తాడని వారు నమ్ముతారు. అందువలన వారిలో మాదిరియైనవాడు "ఈ వచన భావమేదో ఎవనికిని తెలియదు – ఆ మృగం ప్రత్యక్షమైనప్పుడు అది తేటపరచబడుతుందని" అంటాడు. ఈ విధానాన్ని నిరాకరించాలి. ఎందుకంటే ప్రకటన గ్రంథం యొక్క ఉద్దేశానికి, దాని ఏర్పాటుకు యిదంతా వ్యతిరేకమయ్యింది. [49]"అది చేర్చబడదు!" అనే తరువాత పాఠమును చూడు. [50]Franzmann, 98.


[51]William Hendriksen, *More Than Conquerors* (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 273. [52]21:17లో KJV "మనుష్యుని కొలతయే" అని అక్షరార్థమైన తర్జుమా ఉంది. NASB "మానవుని కొలతలు" అని అంది. [53]Jim McGuiggan, *The Book of Revelation,* Looking Into the Bible Series (Lubbock, Tex.: International Biblical Resources, 1976), 205. నరుడు ఆరవ దినమున సృష్టింపబడినందున "ఆరు" నరుని అంకె అని కొందరంటారు. [54]Hendriksen, 182. [55]John J. Van Gorder, *ABC's of the Revelation* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1952), 120. [56]నీవు ఈ పాఠాన్ని ప్రసంగంగా చేసినట్టయితే, వారి పేర్లు జీవగ్రంథములో ఉండేలా నిశ్చయం చేసికోమని నీ శ్రోతలకు చెప్పు. వారు బాప్తిస్మం పొందనట్టయితే, అపొస్తలుల కార్యములు 2ని జ్ఞాపకం చేయి. అక్కడ నమ్మినవారు బాప్తిస్మం

పొంది ప్రభువుచే వారు ఆయన సంఘానికి చేర్చబడ్డారు (38, 41, 47 వచనాలు). సంఘము రక్షింపబడిన జనులైనందున, ఆ సంఖ్యతో చేర్చబడినప్పుడు, రక్షింపబడిన జాబితాతో చేర్చబడింది. నీ శ్రోతల్లో కొందరు బాప్తిస్మం పొందినా నమ్మకంగా లేనివారైతే, జీవగ్రంథంలోనుండి పేరు తుడిచివేయబడే పరిస్థితి ఉందని జ్ఞాపకం చేయి (నిర్గమకాండము 32:32; ప్రకటన 3:5), వారు పునరుద్ధరించబడేలా ప్రోత్సహించు (అపొస్తలుల కార్యములు 8:22, 23; యాకోబు 5:16). [57]Tenney, 68-70. [58]Charles Caldwell Ryrie, *Revelation* (Chicago: Moody Press, 1968), 82-87.

---

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. 13వ అధ్యాయంలో భయపెట్టే ఘటసర్పం యొక్క ఏజెంటు ఎవరు? ఘటసర్పం యొక్క మోసగించే ఏజెంటు ఎవరు?
2. భూ మృగం యొక్క రూపం ఏ విధంగా మోసగించేలా ఉంది?
3. ప్రకటనలో వేరొక చోట భూ మృగం ఏమని పిలువబడ్డాడు?
4. భూ మృగానికి ఉన్న అధికారమెంత?
5. ఈ పాఠం ప్రకారం, హింసింపబడుతున్న క్రైస్తవులకు భూ మృగము దేనికి ప్రతినిధిగా ఉంది?
6. విగ్రహములను ప్రతిమలను పూజించడాన్ని, మ్రొక్కడాన్ని బైబిలు బలంగా ఖండిస్తుంది. ఇది ఎందుకని నీవు తలంచుతావు?
7. నేడు సాతాను యింకను మనలను మోసగించ చూస్తాడా? ఈ పాఠం వాని పద్ధతులలో కొన్నింటిని అవుట్‌లైన్ చేసింది. ఇతరమైనవాటిని నీవు ఆలోచింపగలవా?
8. యోహాను దినాల్లో, భూ మృగము అద్భుతాలు చేసినట్టు కన్పించిందా? అద్భుతములు చేయు సామర్థ్యం (అద్భుతాలు జరిగిస్తున్నట్టు కన్పించడం) దేవుని అంగీకారానికి రుజువేనా?
9. వాక్యం ఉపదేశిస్తున్నామని చెప్పుకునేవారికి ఏ పరీక్ష వర్తింపజేయాలి?
10. "మృగము యొక్క గుర్తు" నిజంగా మనుష్యుల మీద వేసిన గురుతేనా? మృగము యొక్క గురుతును గొఱ్ఱెపిల్ల యొక్క ముద్రతో పోల్చి చూడు.
11. ప్రకటన గ్రంథంలో "ఆరు" అనే అంకెకు సింబాలిక్ భావమేమి? ఆ అంకె మూడుసార్లు తిరిగి అంటే, దాని ప్రాధాన్యత ఏమి?
12. సాతాను నిన్ను ఎప్పుడైనా మోసగించిందా? ఆ అనుభవంనుండి నీవు ఏమి నేర్చుకొన్నావు?



భూ మృగము మనిషిని ముద్రించుట (13:16)